క్లుప్తంగా

భక్తిప్రపత్తులతో కలశస్థాపన


మల్లేశ్వరస్వామి విగ్రహంతో ప్రదక్షిణలు చేస్తున్న వేద పండితులు

గుడుపల్లె: మండలంలోని మల్లప్పకొండపై శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తి ప్రపత్తులతో కలశస్థాపన చేశారు. నూతన ఆలయ కుంభాభిషేకం మహోత్సవాలో భాగంగా మహాగణపతి పూజలు పూజలు చేసి మల్లేశ్వరస్వామి విగ్రహాన్ని పాత ఆలయం నుంచి తీసుకుని వేదపండితులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి యాగశాల వద్దకు తీసుకువచ్చారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు(వాసు)కు వేద పండితుడు బాబు స్వామి కంకణధారణ చేసి చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. యాగశాలలో వేద పండితుల ఆధ్వర్యంలో అంకురార్పణ చేశారు. స్వామి వారి మూల విగ్రహానికి, పూర్ణకుంభం కలశస్థాపనకు హోమాలు నిర్వహించి అగ్ని ప్రతిష్ఠ, నవగ్రహ దీక్ష హోమాలు చేశారు.

పంచాయతీ కార్మికుడిపై కత్తులతో దాడి

సదుం: గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పంచాయతీ కార్మికుడిపై దాడి చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. సోమవారం ఎస్ఐ మారుతి తెలిపిన వివరాలు..సదుం పంచాయతీ కార్యాలయంలో కార్మికుడిగా పని చేస్తున్న నాగేంద్ర ఆదివారం రాత్రి ఎర్రాతివారి పల్లె నుంచి సదుంకు ద్విచక్రవాహనంలో వస్తుండగా, మార్గమధ్యంలో సీఎల్ఆర్సీ భవనం సమీపంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు అతనిపై కత్తులతో దాడి చేశారు. వారి నుంచి తప్పించుకుని వచ్చిన అతడిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడికి గల కారణాలేమిటో పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

జోరుగా హంద్రీ-నీవా పనులు


కాలువ పనులు చేస్తున్న జేసీబీ

రామకుప్పం: మండలంలో హంద్రీ-నీవా పనులు జోరుగా కొనసాగుతున్నాయి. కుప్పం ప్రజలు, రైతన్నల కోసం ఈ పనులను వేగవంతం చేసింది. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్సీ భరత్ అధికారులు, కాంట్రాక్టర్లను కోరారు.

శ్రీకృష్ణుడి ప్రతిమ ఊరేగింపు

బంగారుపాళెం: మండలంలోని కొదలమడుగు గ్రామంలో సోమవారం శ్రీకృష్ణభగవానుడి ప్రతిమను ఘనంగా ఊరేగించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగాంగా ఉదయం గ్రామానికి చెందిన ప్రబోదానంద భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం కృష్ణుడి ప్రతిమను విశేషంగా అలంకరించి, పల్లకిపై కొలువుదీర్చి, పురవీధుల మీదుగా మేళతాళాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనల నడుమ కోలాహలంగా ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కొబ్బరి కాయలు కొట్టి, కర్పూర హారతులు సమర్పించారు.

తుస్సుమన్న బంద్!

- నియోజకవర్గంలో ప్రభావం నిల్
- అన్నిమార్గాల్లో యధావిధిగా నడిచిన బస్సులు
- పని చేసిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు
- ఇబ్బందులు లేకుండా జనజీవనం


పలమనేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో యధావిధిగా సేవలు

పలమనేరు: రూ.371కోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలు పాలవడంపై టీడీపీ సోమవారం రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పలమనేరుతో పాటు నియోజకవకర్గంలో పూర్తిగా బంద్ తుస్సుమంది. నియోజకవర్గంలోని అన్ని మార్గాలతో పాటు అంతరాష్ట్ర బస్సు సర్వీసులు సైతం యధావిధిగా నడిచాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేశాయి. పట్టణంలో దుకాణాలు తెరచుకున్నాయి. ముందస్తుగా స్కూళ్లకు సెలవు ఇవ్వడం మినహా ఎక్కడా బంద్ ప్రభావం కనిపించలేదు. సాధారణ రోజుల్లోగే పరిస్థితి కనిపించింది.

నిరాశలో టీడీపీ శ్రేణులు

చంద్రబాబు జైలు పాలవడంపై ఇచ్చిన బంద్ పిలుపుపై ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తుందని ఆశించిన స్థానిక టీడీపీ శ్రేణులకు నిరాశే ఎదురైంది. చంద్రబాబు స్కామ్‌కు పాల్పడినట్లు పక్కా ఆధారాలున్నట్టు జనానికి బోధపడింది. దీంతో టీడీపీ కార్యకర్తలు అధిష్టానం పిలుపుపై పెద్దగా స్పందించలేదు. కొందరు టీడీపీ నాయకులు అక్కడక్కడా దుకాణాల మూసివేతకు యత్నించినా దుకాణదారులు ఎదురుతిరగడంతో వెనుదిరిగారు.

టీడీపీ నాయకుల ముందస్తు అరెస్ట్

టీడీపీ రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునివ్వడానికి ముందుగానే పోలీసులు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రకటించారు. పట్టణంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి భార్య రేణుకారెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచారు. పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారని 25మంది నాయకులు, కార్యకర్తలను పోలీసుస్టేషన్‌కు తరలించారు. పట్టణంలో స్థానిక పోలీసులతోపాటు ప్రత్యేక బలగాలను మోహరించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే, ఆయా మండలాల్లో టీడీపీ నాయకులను పోలీసులు ముందుగానే అదుపులోకి తీసుకున్నారు.



పలమనేరు బస్టాండులో బస్సులు, రొంపిచెర్లలో కనిపించని బంద్ ప్రభావం

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇళ్లకే పరిమితం అయ్యారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన బంద్‌పై ఎవరూ స్పందించలేదు. గత నెలలో పుంగనూరులో పోలీసులపై దాడి, వాహనాల ధ్వంసం చేసుల్లో పలువురు టీడీపీ కార్యకర్తలు అరెస్ట్ అయి, రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రభావం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలపై చూపింది. మళ్లీ ఆందోళనలు చేస్తే కేసులు తప్పవేమోననే భయంతో ఇళ్లకే పరిమితమయ్యారు. ఆర్టీసీ సర్వీసులు యధావిధిగా నడిచాయి. స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ పనిచేశాయి. అయిననూ అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రొంపిచెర్ల ఎస్ఐ కృష్ణయ్య చర్యలు తీసుకున్నారు.

నేడు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

గంగవరం: మండలంలో మంగళవారం ఎమ్మెల్యే వెంకటేగౌడ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడంతోపాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయనున్నట్టు ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు ఆలకుప్పం గ్లో జగనన్న పాలవెల్లువ(బీఎంసీ) భవనాన్ని, ఆ తర్వాత ఉగిణిలో సీసీ రోడ్డు ప్రారంభించిన అనంతరం ఇదే గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఆ తరువాత నాడు-నేడు ద్వారా ఫేజ్-1లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న జీడిమాకులపల్లె ప్రాథమిక పాఠశాల, గంగవరం జెడ్పీ హైస్కూల్, కొత్తపల్లె ప్రాథమిక పాఠశాల, కీలపట్ల కెజిబివి, గంగవరం-2 ప్రాథమిక పాఠశాల, చిన్నమనాయని పల్లె ఉన్నత పాఠశాల, కలగటూరు, ఏడూరు గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల భవనాలను ప్రారంభిస్తారన్నారు.

ఉలవలు పంపిణీ


విత్తనాలను పంపిణీ చేస్తున్న కూర్మాయి సర్పంచ్

పలమనేరు: ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో ఇస్తున్న ఉలవ విత్తనాలను పంచాయతీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కూర్మాయి సర్పంచ్ చెంగమ్మ కోరారు. సోమవారం గ్రామ రైతుభరోసా కేంద్రంలో రైతులకు ఉలవలను పంపిణీ చేసి ఆమె మాట్లాడారు. వేరుశనగ పంట సాగు చేయని రైతులు ప్రస్తుతం కురిసిన వర్షాలకు ఉలవలు సాగు చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జగన్ మోహన్‌రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ స్పందన, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాడి రైతులకు గడ్డికోత యంత్రాల పంపిణీ


గంగవరం : గడ్డికోత యంత్రాలను పాడి రైతులకు పంపిణీ చేస్తున్న వెటర్నరీ అధికారులు, నాయకులు

గంగవరం: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ధరకు మంజూరు చేసిన గడ్డికోత యంత్రాలను సోమవారం స్థానిక పశు సంవర్ధకశాఖ కార్యాలయం వద్ద రైతులకు పంపిణీ చేశారు. ముందుగా నమోదు చేసుకున్న పాడి రైతులకు మొత్తం 42 గడ్డికోత యంత్రాలు కార్యాలయానికి చేరాయని, వాళ్లందరికీ వీటిని పంపిణీ చేసినట్లు వెటర్నరీ ఏడీ మోహన్ రవి కుమార్ తెలిపారు. ఒక్కో యంత్రం ధర రూ. 33,970 ఉండగా ప్రభుత్వ రాయితీ రూ. 13,588 పోను మిగిలిన రూ. 20, 382 పాడి రైతులు వాటా కింద చెల్లించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణ, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయకులు చంద్రప్ప, ఉదయ్‌కుమార్, రెడ్డి, శ్రీనివాసులు, పాడి రైతులు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లు పంపిణీ

సోమల: ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వాటర్ షెడ్ పీఓ శోభారాణి మాట్లాడుతూ.. మండలంలోని ఆరు పంచాయతీలకు వాటర్‌షెడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం , బీసీలకు 80 శాతం సబ్సిడీతో 12 మంది లబ్ధిదారులకు మడకలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, వైస్ ఎంపీపీ ప్రభాకర, నేతలు గంగాధరం, నాగభూషణం రెడ్డి, ఖయ్యూం బాషా, ఖాదర్ బాషా, ఆటో ప్రసాద్, వెంకట రమణ, సాంబయ్య, మాజీ ఎంపీటీసీ వసంతమ్మ పాల్గొన్నారు.


మడకలను పంపిణీ చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

వేపనపల్లెలో వాటర్ ప్లాంట్ ప్రారంభం


వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవంలో జెడ్పీటీసీ, నాయకులు

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం టి.వేపనపల్లెలో సోమవారం నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభోత్సవం చేశారు. గ్రామస్తుల అభ్యర్ధన మేరకు ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి గ్రామానికి సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.7లక్షలతో వాటర్ ప్లాంట్ నిర్మించారు. ఈ ప్లాంట్‌ను ఎంపీ మిధున్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జెడ్పీటీసీ ఎంఎస్ బాబునాయుడు, సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామస్తులకు ఉచితంగా తాగునీటిని ఇస్తున్నట్టు వారు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, రవిరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, గోపిరెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సోమలలో కేక్ కట్ చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

ప్రజల మనిషి ఎంపీ మిథున్ రెడ్డి

సోమల: ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రజల మనిషని ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంగాధరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీ జన్మదిన వేడుకల్లో ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వ్యాపారాల్లోనూ రాణించండి


సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా పీడీ రాధమ్మ, చిత్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

- మహిళా గ్రూపులకు మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రాధమ్మ పిలుపు

పలమనేరు: జిల్లాలోని మహిళా గ్రూపు సభ్యులు వ్యాపారాల్లోనూ రాణించాలని మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రాధమ్మ పిలుపునిచ్చారు. పట్టణంలోని కొత్తపేట సచివాలయం వద్ద స్థానిక మెప్మా మహిళలు ఉత్పత్తి చేసిన పలు రకాల వస్తువుల ప్రదర్శన కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్రతో కలసి సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. మహిళలు తయారు చేస్తున్న ఆహారపదార్థాలు, బ్యాగులు, చీరలు, ఇతర వస్తువులను సులభంగా మార్కెటింగ్ చేసుకోవడానికి ఇలాంటి ప్రదర్శనలు విరివిగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.దీంతో పాటు పట్టణంలో పేరొందిన హోటళ్ల వద్ద ఆహా క్యాంటీన్ల పేరిట కియోస్కులను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లోనూ సత్తా చాటాలని కోరారు. వ్యాపారంపై దృష్టి సారిస్తే మంచి ఆదాయం పొందవచ్చన్నారు. తద్వారా కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండవచ్చన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, మెప్మా నిర్వాహకులు ఉమేష్ జాదవ్, సిబ్బంది, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ



సోమల : మృతుని భార్యకు నగదు అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరయ్య, పెద్దపంజాణి: బెరపల్లెలో..

సోమల: మండలంలోని మఠంగొల్లపల్లెకు చెందిన మల్లికార్జున అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. వైఎస్సార్ బీమా కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 వేలను ఎంపీపీ ఈశ్వరయ్య, సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు మృతుడి భార్యకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, మాజీ సర్పంచ్ శ్రీరాములు, వాటర్‌షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి, పంచాయతీ కార్యదర్శి దివ్యభారతి, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగార్జున, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బెరపల్లెలో..

పెద్దపంజాణి: మండలంలోని బెరపల్లెకు చెందిన సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. తక్షణ సాయంగా మృతుని భార్య కవితకు సోమవారం వైఎస్సార్ బీమా కింద రూ.10వేలను పార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జాఫర్, శ్రీరాములు రెడ్డి, రెడ్డి బాషా, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం' తనిఖీ

పలమనేరు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ లీలారాణి సోమవారం పరిశీలించారు. జల్లిపేట, కూర్నాయి, ముడివారిపల్లెలో ఆమె మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, నిర్వాహకులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. అనంతరం పిల్లల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ లీలారాణి

నేడు వలంటీర్లకు ఇంటర్వ్యూలు

వి.కోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు గ్రామ వలంటీర్ల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి మహేష్ సోమవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఫొటోలతో హాజరు కావాలన్నారు.

వేద గణితంపై విద్యార్థులకు శిక్షణ

బంగారుపాళెం: విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు వేదగణితం ఉపయోగపడుతుందని మంగళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజ్యలక్ష్మి అన్నారు. పాఠశాలలో సోమవారం విద్యార్థులకు వేదగణితంపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు గణితంపై పట్టు సాధించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. హైదరాబాద్‌కు చెందిన వేదిక్ గురువు ఆర్ వీవీ ప్రసాదరావు వేదగణితం ఉపయోగాలు, లాభాలను వివరించారు. సంకలన, గుణకారాల్లో సూక్ష్మ పద్ధతులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు గణితంలో పట్టు సాధించేందుకు కృషి చేయాలన్నారు. జనవిజ్ఞాన వేదిక విద్యా విభాగం జిల్లా కన్వీనర్, గణితావధాని అరుణ్‌శివప్రసాద్ మాట్లాడుతూ, ప్రసాదరావు వద్ద శిష్యరికం మూలాన తాను వేదగణితం, గణిత ప్రజ్ఞాధారణ కార్యక్రమాలను చేయగలుగుతున్నట్టు చెప్పారు. అనంతరం ప్రసాదరావును ఉపాధ్యాయులు సన్మానించారు.


ప్రసాదరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు ఆటల పోటీలు


కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

సదుం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పోటీలలో ప్రతిభ కనబరచిన వారిని నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్టు హెచ్ఎం సుబ్రమణ్యం తెలిపారు.

ఎంపీ జన్మదినం.. సామాజిక సేవలు ఘనం




చౌడేపల్లె: అన్నదానం చేస్తున్న చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, పెద్దిరెడ్డి, కుప్పం: అన్నదానం చేస్తున్న ఎమ్మెల్సీ భరత్, సదుం: అన్నదానం చేస్తున్న నాయకులు




పుంగనూరు: అన్నదానం చేస్తున్న అలీమ్‌బాషా, నాగభూషణం, రొంపిచెర్ల: రక్తదానం చేస్తున్న పార్టీ కార్యకర్తలు, పలమనేరులో...

చౌడేపల్లె/పుంగనూరు/పులిచెర్ల(కల్లూరు/రొంపిచెర్ల/సదుం/పలమనేరు/కుప్పం: రాజంపేట ఎంపీ, లోక్ సభ ప్యానల్ స్పీకర్ పీవీ. మిథున్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని సోమవారం విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. చౌడేపల్లె బస్టాండులో యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు ఆధ్వర్యంలో చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి 3 వేల మందికి అన్నదానం చేసి మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రిలో పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. మాజీ ఎంపీపీ రెడ్డిప్రకాష్, చౌడేపల్లె సర్పంచ్ వరుణ్ ఆధ్వర్యంలో ఎస్వీఎస్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ (మదనపల్లె) సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 23 మంది యువకులు రక్తదానం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, బోయకొండ కమిటీ చైర్మన్ శంకర్‌నారాయణ, మాజీ ఎంపీపీ అంజిబాబు, రాధాకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సినిమా రాజారెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ సాధిక్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

పుంగనూరు: రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, చైర్మన్ అలీమ్‌బాషా, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము తదితరులు రాజంపేట ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. బస్టాండులో రాజేష్, సురేష్, బండకుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వీరితో పాటు ముస్లిం మైనారిటీ నాయకుడు సిద్దిక్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ లలిత, కౌన్సిలర్లు త్యాగరాజు, కిజర్‌ఖాన్, రేష్మా, సాజిదాబేగం, నరసింహులు, జేపి యాదవ్, కాళిదాసు, పార్టీ నాయకులు జయరామిరెడ్డి, మహబూబ్‌బాషా, కిషోర్, శ్రీనివాసులు, నజీర్, జావీద్, నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సదుం: జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ, వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేశారు. పేదలకు అన్నదానం చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి ట్రస్ట్, కుంచ ప్రభావతమ్మ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి లక్ష్మీపతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 52 మంది రక్తదానం చేశారు. ఎంపీపీ ఎల్లప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్లలో చిత్తూరు జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ గోటూరి మురళీమోహన్‌రెడ్డి, కొమ్మిరెడ్డిగారిపల్లెలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు పోకల అశోక్‌కుమార్, ఎంపీపీ సురేంద్రనాధరెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మురళీధర్, జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, నాదమునిరెడ్డి, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, రాయల్ మోహన్, విజయకుమార్, కొండా మురళి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్లలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడంతోపాటు తిరుపతి రుయా ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో దాదాపు 50 మంది రక్తదానం చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రహీంఖాన్, చెంచురెడ్డి, కోటా వెంకటరమణ, విజయశేఖర్, సూర్య నారాయణరెడ్డి, రామనారాయణ రెడ్డి, బాలాజీ, విజయ భాస్కర్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర ఆధ్వర్యంలో సోమవారం కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జాఫర్, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, చెంగారెడ్డి, వైస్ చైర్మన్లు కమాల్, కిరణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

కుప్పం: ఎమ్మెల్సీ భరత్ తన కార్యాలయంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు మొగశాల రెడ్డెప్ప, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.